క్లుప్తంగా

పాఠశాలలకు వంటపాత్రల పంపిణీ



పాఠశాలల వారీగా వంటపాత్రలను పంపిణీ చేస్తున్న సీఆర్పీలు

వేపాడ: సర్కారు పాఠశాలలకు ప్రభుత్వం వంట పాత్రలను సరఫరా చేసిందని ఎంఈఓ ఎంఈఓ బాలభాస్కరరావు తెలిపారు. మండలంలోని 48 పాఠశాలలకు వంట పాత్రలను స్థానిక మండల విద్యావనరుల కేంద్రం నుంచి ఎండీయూ వాహనాల ద్వారా గురువారం పాఠశాలలకు చేర్చారు. సీఆర్పీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు



గాయాలపాలైన గణేష్

జామి: మండలంలోని భీమసింగి గ్రామ సమీపంలో గురువారం ఓ కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు తలారి గ్రామానికి చెందిన ఏ.గణేష్ తన గ్రామం నుంచి విజయనగరం వైపు బైక్‌పై వెళుతున్నారు. అదే సమయంలో విజయనగరం నుంచి భీమసింగి వైపు వస్తున్న ఓ కారు బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గణేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది క్షతగాత్రుడిని విజయగనరం లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

నవంబర్ రేషన్‌లో కందిపప్పు,గోధుమపిండి



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎస్‌డీటీ ఇందిర

వేపాడ: నవంబర్ నెలలో రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు కందిపప్పు, గోధుమ పిండి అందజేయనున్నట్లు సీఎస్‌డీటీ ఇందిర తెలిపారు. మండలంలోని రేషన్ డీలర్లతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెలలో రేషన్ కార్డు దారులకు గోధుమ పిండి, కంది పప్పు విక్రయించాల్సి ఉన్నందున డీడీలు తీయాలని డీలర్లకు సూచించారు. రేషన్ పంపిణీ సకాలంలో, సక్రమంగా చేపట్టాలని కోరారు.

ఆర్ఓబీ వద్ద గోతులు పూడ్చివేత



పెదమానాపురం రైల్వే గేటు వద్ద గోతుల పూడ్చివేత పనులు

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం రైల్వే గేటు వద్ద ఆర్ఓబీ(రైల్వే ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంలో భాగంగా జాతీయ రహదారిపై ఏర్పడిన గోతులను ఆర్ఓబీ అధికారులు గురువారం పూడ్చి వేశారు. జాతీ య రహదారిపై గోతులు ఏర్పడడంతో వాహనచోదకులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు ఆర్ఓబీ జేఈ మురళి దృష్టికి బుధవారం తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి గోతులను పూడ్చి వేయించారు.

నలుగురు జూదరుల అరెస్టు

కొత్తవలస: మండలంలోని చింతలదిమ్మ సమీపంలోని రాజన్నకాలనీ వద్ద నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ వీరజనార్దన్ తన సిబ్బందితో గురువారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3,540 నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

అమృత కలశాలతో ర్యాలీ



ర్యాలీ చేస్తున్న ఎంపీడీఓ,తదితరులు

వేపాడ: నామట్టి- నా దేశం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్ నేతృత్వంలో గురువారం అమృత కలశాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు మండలంలో కలశాలతో సేకరించిన మట్టి, బియ్యంతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశం కోసం అమరులైన సైనికుల త్యాగాలకు గుర్తుగా ఢిల్లీలో స్మారక స్తూపం (అమృత వాటిక) నిర్మించనున్నారు. మండలంలో సేకరించిన మట్టి కలశాలను కె.ఆర్.పేట వలంటీర్ మురుకుర్తి సింహాద్రి ఢిల్లీకి తీసుకువెళతారని చెప్పారు. ఈఓపీఆర్డీ ఉమ, ఏపీఓ ఆదిలక్ష్మి, ఏపీఎం శ్రీనివాసరావు, స్వచ్ఛభారత్ కో-ఆర్డినేటర్ రాంబాబు, వీఓఏలు, సీసీలు పాల్గొన్నారు.

పల్లె చెంతకు పాలన

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



గొట్లాం సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, నాయకులు

బొండపల్లి: ప్రజలు ప్రభుత్వ సేవల కోసం జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను పల్లె ముంగిటకే తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గొట్లాం గ్రామంలో రూ.41 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.21 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్సీ పి.సూర్యనారాయణ మూర్తిరాజు (సురేష్ బాబు)తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ సాకారం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90 శాతానికి పైగా అమలు చేశామని చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పార్టీలక తీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను ఎక్కడా అవినీతి, అక్రమాలకు తావులే కుండా అందిస్తున్నామని వివరించారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ఆస్పత్రులను ఆధునీకీకరిస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో మౌలికసదుపాయాలు మెరుగుపరిచామని, విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అవినీతి తప్ప... ఎక్కడా అభివృద్ధి జరగలేదని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల కోసం నియోజకవర్గంలో రూ.1,100 కోట్లకు పైగానే ఖర్చు చేశామని స్పష్టం చేశారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, స్థానిక సర్పంచ్ మండా ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు మీసాల తులసీరాం, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు జాబితా ప్రదర్శన



గుర్ల: ఆనందపురం ఆర్బీకే వద్ద ఈ-క్రాప్ జాబితాను ప్రదర్శిస్తున్న జేడీ రామారావు



జామి: ఆర్.బి.పురంలో ఆర్బీకేలో జాబితాను ప్రదర్శిస్తున్న ఏఓ కిరణ్‌కుమార్,సర్పంచ్ కృష్ణ

గుర్ల: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ-క్రాప్‌లో నమోదైన పంటలకు సంబంధించి రైతుల వివరాలతో కూడిన జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకే) గురువారం ప్రదర్శించి, గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని ఆనందపురంలో నిర్వహించి న కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీ వి.టి.రా మారావు మాట్లాడుతూ ఈ-క్రాప్ జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తెలియజేయాలని రైతులను కోరారు. మండలంలో ఈ-క్రాప్ నమోదు శతశాతం చేశా మని, ఏమైనా లోపాలు ఉంటే తెలియ జేస్తే సరిచేస్తామన్నారు. జాబితాలను సచివాలయాల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచాలని వీఏఏలను ఆదేశించారు. ఏడీఏ కోటేశ్వరరావు, ఏఓ తిరుపతిరావు పాల్గొన్నారు.

29, 30న పరిష్కారం

జామి: ఈ-క్రాప్ జాబితాలో రైతులు తమ వివరాలు ఏమైనా తప్పుగా నమోదైతే వీఏఏల దృష్టికి తీసు కువస్తే ఈనెల 29, 30వ తేదీల్లో సరిచేసి, సమస్యను పరిష్కరిస్తారని ఏఓ కిరణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఆర్.బి.పురం, పావాడ, కలగాడ గ్రా మాల్లో ఈ-క్రాప్ జాబితాలపై గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ నమోదు జాబితాను ప్రదర్శించారు. ఏఓ మాట్లాడుతూ రైతులు జాబితాను చూసు కుని సాగుచేస్తున్న పంట, భూవిస్తీర్ణం, నీటి సదుపాయం లాంటి వివరాలు సరిగా ఉన్నదీ లేనిదీ సరిచూసు కోవాలన్నా రు. వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రిఫరల్ కేసులను కేజీహెచ్‌కు పంపాలి



మాట్లాడుతున్న రైతుసంఘం నేతలు

శృంగవరపుకోట: అత్యవసర వైద్య సేవలు కావాల్సిన రిఫరల్ కేసులను ఎస్.కోట ప్రభుత్వ ఆస్పత్రి నుంచి నేరుగా విశాఖపట్నంలోని కె.జి.హెచ్‌కు పంపే ఏర్పాటు చేయాలని, అందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ డిమాండ్ చేశారు. ఎస్.కోట ప్రభుత్వ ఆస్పత్రి వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అయిదు మండలాలతో పాటు అరకు, అనంతగిరి మండలాల నుంచి నిత్యం వందల సంఖ్యలో రోగులు ఈ ఆస్పత్రికి వస్తుంటారని చెప్పారు. వీరిలో రిఫరల్ కేసుల్ని విజయనగరం పంపుతున్నారని, అక్కడి నుంచి మళ్లీ విశాఖ కేజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారని, వైద్యం అలస్యం అవడంవల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం చొరవ తీసుకుని ఎస్.కోటకు దగ్గరగా ఉన్న విశాఖ కేజీహెచ్‌కు రిఫరల్ కేసులు తరలించే అవకాశం కల్పించాలని కోరారు. ఏపీ రైతుసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

కొత్తవలస: వచ్చేనెల 9,10 తేదీల్లో సీతారామరాజు జిల్లా అరకులో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అండర్-14 విభాగంలో బాలబాలికల జట్లను ఎంపిక చేసేందుకు శుక్రవారం పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ కృష్ణంరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు సాగుతాయన్నారు. ఉమ్మడి జిల్లాలోని 11 నియోజకవర్గాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారన్నారు. ఇందులో ప్రతిభ చూపినవారిని బాలుర జట్టుకు 12 మంది, బాలికల జట్టుకు 12 మందిని ఎంపిక చేస్తామన్నారు. వీరు వచ్చేనెలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో విజయనగరం ఉమ్మడి జిల్లాల తరఫున తలపడతారని తెలిపారు.

నేడు తుమ్మికాపల్లి సచివాలయ భవనం ప్రారంభం

కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారం భించనున్నట్లు పంచాయతీరాజ్ డీఈ సీహెచ్.నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

చెత్త సేకరణ బుట్టల పంపిణీ



పంచాయతీ కార్యదర్శులకు డస్ట్ బిన్లను పంపిణీ చేస్తున్న నాయకులు

మెరకముడిదాం: ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వరుగా సేకరించేందుకు మండలానికి ప్రభుత్వం 24,354 డస్ట్ బిన్లను సరఫరా చేసింది. వీటిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రత్నం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ గురువారం అందజేశారు. మండలంలో ప్రతీ ఇంటికి రెండు డస్ట్ బిన్‌లు చొప్పున పంపిణీ చేయాలని నాయకులు సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయించాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండలంలోని జామి- ఏ.ఆర్.పేట ఫీడర్ పరిధి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సీహెచ్.దేముడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ లైన్ మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో పాతభీమసింగి, వి.ఆర్.పాలెం, సోమయాజులపాలెం, వెన్నె, జన్నివలస, శాశనపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉచితంగా కార్పొరేట్ వైద్యం



గుర్ల: కెల్ల గ్రామంలోని వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలు

'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా నిర్వహిస్తున్న వైద్యశిబిరాల్లో ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం ఊరిలోనే అందుతోందని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు గ్రామాల్లో కొనసాగుతున్నాయి. గురువారం నిర్వహించిన శిబిరాలను ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. ఎల్.కోట మండలంలోని భీమాళిలో నిర్వహించిన శిబిరాన్ని జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ ఎం.శ్రీనురాజు, సర్పంచ్ కొయ్యాన కృష్ణ, ఉప సర్పంచ్ ఎం.గణేష్, గరివిడి మండలం దేవాడలో శిబిరాన్ని ఎంపీడీఓ జి.భాస్కరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, నాయకులు ఎలకల అప్పలనాయుడు, పొన్నాడ కుమార్, కరణం అప్పలనాయుడు, జమ్ము రామునాయుడు, తమ్మి నాయుడు సందర్శించారు. గుర్ల మండలంలోని కెల్లలో శిబిరాన్ని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, గజపతినగరం మండలంలోని జిన్నాం గ్రామంలో శిబిరాన్ని జెడ్పీటీసీ గార తవుడు, నాయకుడు బెల్లాన త్రినాథరావు పర్యవేక్షించారు.

– లక్కవరపుకోట/గుర్ల/ చీపురుపల్లిరూరల్(గరివిడి)/మెంటాడ(గజపతినగరం రూరల్)



లక్కవరపుకోట: భీమాళిలో శిబిరాన్ని సందర్శిస్తున్న జెడ్పీటీసీ వరలక్ష్మి



గుర్ల: కెల్లలో వృద్ధురాలికి మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకుడు సన్యాసినాయుడు



చీపురుపల్లిరూరల్(గరివిడి): దేవాడలో వృద్ధులకు మందుల కిట్‌లు అందజేస్తున్న నాయకులు, అధికారులు



మెంటాడ(గజపతినగరం రూరల్): జిన్నాంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ తవుడు

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించేందుకే బస్సుయాత్ర



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్,వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జి అప్పిరెడ్డి

బొండపల్లి: నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని, జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రజలకు వివరించేందుకే మంత్రులు సామాజిక సాధికార బస్సుయాత్ర చేస్తున్నారని ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఇన్‌చార్జి లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గజపతినగరం నియోజక వర్గ కేంద్రానికి బస్సు యాత్ర చేరుకోనున్న నేపథ్యంలో బొండపల్లి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో గొట్లాం గ్రామంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పి.సూర్యనారాయణమూర్తిరాజు(సురేష్‌బాబు)తో కలిసి గురువారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ బస్సు యాత్రను మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. బస్సు యాత్రకు అన్ని వర్గాల ప్రజలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేని విధంగా పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ, పేదల ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల తులసీరాం, మహంతి రమణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించండి



వంట పాత్రలను పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు

మెరకముడిదాం: జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, రుచికర భోజనం అందించాలని మధ్యాహ్న భోజనం వంటల నిర్వాహకులకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వి.రమణరాజు,తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్. ఆర్.కె.ప్రసాద్ సూచించారు. మండలంలోని పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన వంట పాత్రలను స్థానిక ఎమ్మార్సీలో వంట నిర్వాహకులకు ఎంఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. నాడు-నేడుతో పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు పిల్లలకు రోజుకో మెనూతో భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్



గంట్యాడ: పోలీసుల విధులను విద్యార్థులకు వివరిస్తున్న హెడ్ కానిస్టేబుళ్లు



వేపాడ: వల్లంపూడిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గంట్యాడ: స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుళ్లు జె. శ్రీనివాస్, ఎం.వి.రమణమూర్తి స్థానిక పాఠశాలల విద్యార్థులకు పోలీసుల విధులు, రికార్డుల నిర్వహణ, ఎఫ్ఐఆర్ నమోదు, ఆయుధాల పనితీరు తదితర అంశాలను వివరించారు. ప్రజలకు రక్షణ కల్పించేందుకే పోలీస్ వ్యవస్థ ఉందని, ఆపదలో ఉన్న వారు ఎవరైనా ధైర్యంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని హెడ్ కానిస్టేబుళ్లు తెలిపారు.

వల్లంపూడిలో...

వేపాడ: మండలంలోని వల్లంపూడి పోలీస్ స్టేషన్‌లో గురువారం సాయంత్రం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కానిస్టేబుల్ సత్యం, మహిళా పోలీస్ స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కల్పించారు. నేరస్తులను పెట్టే గదులను విద్యార్థులకు చూపించారు.

ఓపీఎస్ సాధన కోసం 29న ధర్నా



శృంగవరపుకోట: ధర్మవరం హైస్కూల్‌లో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఏపీటీఎఫ్ నేతలు



చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

శృంగవరపుకోట: ఉపాధ్యాయ, ఉద్యోగులకు సమస్యగా ఉన్న సీపీఎస్‌ను ఓపీఎస్‌గా మార్చాలన్న డిమాండ్‌తో విజయ వాడలో ఈనెల 29న నిర్వహించనున్న ధర్నాను ఉపాధ్యాయులు అంతా విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏ.సదాశివరావు కోరారు. సంబంధిత గోడపత్రికలను ధర్మవరం ఉన్న త పాఠశాలలో గురువారం ఆవిష్కరిచారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.కృష్ణ, జిల్లా సహాధ్యక్షులు వై.వెంకటరావు, సీహెచ్.కూర్మారావు, రాష్ట్ర కౌన్సిలర్ వి.సన్యాసిరావు, హెచ్ఎం బి.ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

చీపురుపల్లిరూరల్: పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 29న విజయవాడలో చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో సంబంధిత గోడపత్రికలను ఆ సంఘం ప్రతినిధులు ఎం.వి.రమణ,ఏ.వి.శ్రీనివాస్, పి.జగన్నాథం, అచ్చంనాయుడు, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.

రూ.88 లక్షలతో చౌదంతివలస రోడ్డు పునరుద్ధరణ



ఎన్‌హెచ్-26 నుంచి చౌదంతివలసకు వేసిన తారురోడ్డు

దత్తిరాజేరు: మండలంలోని చౌదంతివలస గ్రామ తారురోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి కావ డంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి-26లో చౌదంతివలస కూడలి నుంచి గ్రామానికి వెళ్లే సుమారు మూడు కిలో మీటర్ల రోడ్డు ఎన్నో ఏళ్ల క్రితం శిథిల మైంది. వర్షాకాలంలో రోడ్డుపై గోతుల్లో నీరునిలిచిపోతుండడంతో రాకపోకలు సాగించేందుకు గ్రామస్తులు నానా అవస్థలు పడేవారు. సమస్యను గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బొత్స అప్పలనర సయ్య దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు.రోడ్డు పునరుద్ధరణ పనులు చేపడతామని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. హామీ మేరకు రోడ్డు పునరుద్ధరణకు ఏఎంసీ నిధులు రూ.88 లక్షలు మంజూరు చేయించారు. కొద్ది రోజుల క్రితమే రోడ్డు పనులను ప్రారంభించి, పూర్తి చేశామని ప్రాజెక్ట్ డీఈ అప్పలనాయుడు గురువారం చెప్పారు. రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఆ గ్రామ సర్పంచ్ గేదెల శ్రీదేవి, అదే గ్రామానికి చెందిన ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలను పరిష్కరించండి

గజపతినగరం: ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్‌జీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.చంద్రరావు కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించేలా, పీ ఎఫ్ వర్తించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. హెల్త్‌కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.